# అమ్మ మనసు

సాగర్, ప్రియ చక్కనైన పేర్లు, ము చ్చటైన జంట. భార్యభర్తలు ఇలా ఉండాలి అని వీళ్ళను చూసి ఎవరైనా నేర్చుకోవాలి... ఎన్ని సమస్యలున్నా బయటకు తెలియనివ్వకుండా, ఆ నాల్గు గోడల మధ్యే పరిష్కరించుకుంటారు. ఒక్క మాటలో చెప్పాలంటే వాళ్ళ గురించి చెప్పడానికి అక్షరాలు, మాటలు సరిపోవు. అలాంటి భార్యాభర్తలు నా రూం పక్కనే ఉండటం నా అదృష్టం.

ఒక్కొక్కసారి అన్నం వెయ్యకపోయినా నా ళ్ళింటి దగ్గరే, కూర లేకపోయిన వాళ్ళింటి దగ్గర్నించే వస్తాయి. వాళ్ళ మంచితనానికి ఒక్కొక్కసారి ఆనందంతోనో, బాధతోనో తెలియదు కానీ నా కళ్ళ వెంబడి నీళ్ళు వస్తుంటాయి.

అలాంటి సాగర్ ఒకే ఒక విషయంలో నాకు నచ్చదు. ఆ విషయం 'అమ్మ'.

★★ ★★ ★★ ★★

రూంలో ఏం చెయ్యాలో తెలియక చదివిన పుస్తకాలనే చదువుతూ కుర్చున్నాను.

''హల్లో సర్! ఏం చేస్తున్నారు...'' అంటూ సాగర్ వచ్చి నా పక్కన కూర్చున్నాడు.

''ఏం లేదు సార్! పని పాటా లేదు కదా! పుస్తకాలు తిరగేస్తున్నాను. ఇంతకీ ఈ రోజు మీరు డ్యూటీకి వెళ్ళలేదా?'' అడిగాను.

''లేదు సర్! కొద్దిగా పని వుండి ఈ రోజు లీవ్ పెట్టాను. టైం వేస్ట్ కాకుండా ఏదైనా కథ రాయవచ్చుగా...'' ఉత్సాహంగా, ప్రోత్సాహంగా చెప్పాడు.

''అయిడియాలు రావడం లేదు సర్...'' నిరాశగా అన్నాను. వెంటనే సాగర్ గట్టిగా నవ్వేడు. పదే పదే నవ్వాడు. నాకు ఆశ్చరం వేసింది. ''ఎందుకు సర్! నవ్వుతారు'' విష్టారంగా అడిగేను.

''ఈ రోజు, రేపు కథలకు అయిడియాలు ఎందుక, ఒక ఇంగ్లీషు పిక్చర్ చూస్తే చాలు. పది కథలు రాసుకోవచ్చు...'' అతని కంఠంలో విజాయితీ ధ్వనించింది.

''నాకు అలా రాయాలనిపించదు... వాస్తవాలను కథలుగా రాయాలనిపిస్తాయి...'' అంటూ సాగర్ కళ్ళల్లోకి సూటిగా చూశాను.

''ఎక్కడ దొరుకుతాయి...'' మామూలుగా అన్నాడు.

''మీరు చెప్పితే...'' వెంటనే అనేశాను.

''నేనే...'' ఆశ్చర్యంతో అతని ముఖం క్వోశ్చన్ మార్కులా పెట్టి అడిగేడు.

''అవును సర్... అడిగితే కోపం రాదు కదా!'' మెల్లిగా అనునయంగా అడిగేను.

''నో సర్! అడగండి. మీకు కాక ఎవరికి చెప్తాను'' ఉత్సాహంగా అన్నాడు.

''మీ అమ్మ గురించి— మీరు ఇంట్లోంచి ఎందుకు వచ్చేసారో దాని గురించి...'' అంటు ఆగి, సాగర్ కళ్ళల్లోకి చూస్తుండసాగాను. అతని ముఖం సీరియస్ అయింది.

''కుమార్! ఆ విషయం వదిలెయ్యి...' సీరియస్‌గా చెప్పాడు. ''ప్లీజ్...''

''సారీ...'' అంటూ వెళ్ళిపోతున్న సాగర్ వైపు ఆశ్చర్యంగా చూస్తుండిపోయాను. ఎప్పుడూ నవ్వుతూ, నవ్విస్తూ ఉండే సాగర్ అమ్మ పేరు ఎత్తగానే ఎందుకు అంతా సీరియస్ అవుతాడు...?

★★ ★★ ★★ ★★

ధభ ధభమని తలుపు ఒకే లెక్కన చప్పుడవుతుంటే అందమైన నిద్రను పాడు చేసిన్నందుకు కోపంగా లేచి విసురుగా తలుపు తీసిన నేను ఉలిక్కి పడ్డాను. ఎదురుగా ప్రియ కళ్ళ వెంబడి నీళ్ళతో... ''కుమార్! ఆయన కడుపు నొప్పిని గంట నుంచి తెగ మెలికలు తిరుగుతున్నారు...



నిమ్మలపూడి రమేష్‌కుమార్

ఎం వెయ్యాలో తెలియక... వస్తున్న దుఃఖాన్ని ఆపాలవి శతవిధాల ప్రయత్నం వేస్తూ వెప్పింది.

"అరే! అలాగా ఒక విమిషం" అంటూ గభ గభ డ్రప్ వేసుకువి, సాగర్ దగ్గరికి వచ్చాను. అతను కడుపు పట్టుకువి బాధతో మెలికలు తిరిగిపోతున్నాడు. అతవి ముఖం మాస్తుంటేవే తెలుస్తుంది అతను ఎంత బాధ పడుతున్నాడో...!

"వెంటనే హస్పటల్ కి తీసుకెళ్దాము. రిక్షాను తీసుకొస్తాను" అంటూ బయటకు వచ్చి రిక్షాను తీసుకొచ్చి సాగర్ వి హస్పటల్ లో వేర్చాను.

"కుమార్! ఇరవై నాల్గు గంటల్లో ఆపరేషన్ వెయ్యాలి— లేకపోతే ప్రాణానికే ప్రమాదం. అపెండిసైటిస్ ఇది..." వెప్పాడు డాక్టర్.

"వెయ్యండి పర్..."

"ఖర్చు అవుతుంది..."

"ఎంతైనే ఫర్వాలేదు పర్— మీరు ఆపరేషన్ వెయ్యండి..." ఆవేశంతో అనేశాను.

★★ ★★ ★★ ★★

ఒక్క పక్కన భర్త బాధతో మెలికలు తిరుగుతుంటే, అతన్ని ఎలా రక్షించాలో తెలియక, ఎక్కడ్నించి మనీ తేవాలో తెలియక, ఏం వెయ్యాలో తెలియని విస్సహాయ పరిస్థితుల్లో "వనాశారా! ఎప్పుడైనా నా దగ్గర పది రూపాయలు వుంచమంటే ఉంచరు. ఇప్పుడేమయింది. నాకిస్తే నేను ఏమైనా తినేస్తానా....?" ఆవేశంతో, ఆవేశంలో నుండి ప్రేమతో, ప్రేమలో నుండి వాస్తవంలోకి మాస్తూ బాధపడుతుంది— అరుస్తుంది.

ఆమె మానసిక పరిస్థితి గమనించి "మీరేమి బాధపడకండి నేను తీసుకొస్తాను. మీరు అతని దగ్గర కూర్చుండి..." అంటూ వడివడిగా అడుగులు బయటకు వేశాను.

★★ ★★ ★★ ★★

స్నేహితులను, బంధువులను, తెలిసిన వాళ్ళని ప్రతి ఒక్కర్ని బ్రతిమాలి, వేధించిన ఒక్క పైసా కూడా వేతిలోకి రాలేదు. ఎందుకో నాకు తెలుసు. నేను నిరుద్యోగిని గనుక...?

ఏ విధమైన సహాయం ఏప్పుడైనా వాళ్ళకి వెయ్యల పరిస్థితుల్లో ఉంటానమకున్నా నేను ప్రాణాపాయ పరిస్థితులో ఉన్నా సాగర్ కి ఏమి వెయ్యలేకపోతున్నందుకు నా మీద నాకే అసహ్యం వేసింది.

★★ ★★ ★★ ★★

విస్సహాయంగా, విరుత్సాహంగా హస్పటల్ కి వచ్చి గేటు దగ్గర నిల్చున్నాను. ఎం వెప్పాలో, ఎం వెయ్యాలో తెలియక శూన్యంలోకి మాస్తూ, కళ్ళమ్మట వస్తున్న నీళ్ళను అయితే ఆపగలిగేను కానీ గుండెల్లో బాధని ఆపుకోలేక పోతున్నాను. ఎలా... ఎలా? ఆలోచనలతో ఉన్నా నాకు "బాబు!" అన్న పిలుపుకి ఉలిక్కిపడి మాశాను.

ఎదురుగా సాగర్ వాళ్ళమ్మ వర్షించే మేఘులుగా వున్న కళ్ళతో...?

"ఇదిగో, ఇది తీసుకెళ్ళి ఎక్కడైన తాకట్టు పెట్టి డబ్బు తీసుకురా బాబు..." నా పరిస్థితి గమనించి, మెడలోని మంగళ సూత్రం తీసి నా వేతిలో పెట్టబోయింది.

"వద్దండి... నేను ఎలాగోలా మాస్తాను...!" అంటూ వెనక్కి అడుగేశాను.

"ఆలస్యం వెయ్యకు బాబు... అవతల సాగర్..." కళ్ళ వెంబడి నీళ్ళతో, మాటలు పూడుకుపోతుండగా నా వేతిలో తాళి పెట్టి, వస్తున్న దఃఖాన్ని ఆపుకుంటూ హస్పటల్ లోకి దారి తీసింది అమ్మ.

కడుపు మాడి పస్తులున్న రోజుల్లో కూడా అమ్ముకోలేని తాళి ఈ రోజు కొడుకు కోసం.

అందుకే స్త్రీ మాతృమూర్తి అయింది. నా కళ్ళల్లో రెండు కన్నీటి బొట్టులు రాలి ఆ మంగళ సూత్రాలు పై పడి తళుక్కున మెరిశాయి. మాతృమూర్తి మనస్సులా...!

★★ ★★ ★★ ★★

"పర్..."

"వెప్పండి పర్..."

"ఎం వెప్పాలి పర్... మీరే వెప్పాలి..." ఆవేశంగా అనేశాను.

"కుమార్..." అతని కంఠంలో బాధ.

"యస్... నిన్ను నవమాసాలు మోసి, కని, పెంచి, పెద్ద చేసి, పెళ్ళి చేసి నీకంటూ ఒక ప్రత్యేకతను నిలబెట్టిన నీ తల్లి, నీవు జులాయిగా తిరుగుతుంటే మట్టు పక్క జనాలు మీ అమ్మ

"మీ అమ్మ గురించి..."

"కుమార్..."

"ఛీ! ఇంకా మీ అమ్మ మీద కోపం ఉందంటే నాకు చాలా సిగ్గుగా ఉంది. ఆపరేషన్ కి మనీ కావలసి వ , నేను, నీ పెళ్ళాం, నీ స్నేహితులు, నీ బంధువులు ఎవరు సహాయపడలేదు. అలాంటి టైంలో జీవితాంతం మెడలో ఉండవలసిన తాళి బొట్టుని నీ కోసం తాకట్టు పెట్టి నిన్ను బ్రతికించినందుకా పర్ మీ అమ్మ మీద కోపం...

ముందే నిన్ను తిడుతుంటే, కట్టుకున్నా పెళ్ళాన్ని పోషించలేని వాడికి పెళ్ళి ఎందుకు చే వు అని కొడలే ప్రశ్నగా మారి అమ్మ ముందుంటే, ఎం వెయ్యాలో విస్సహాయ పరిస్థితిలో, నిన్ను తిట్టిందని, అందరి ముందు అవమానపరిచిందని, ఇంట్లోంచి బయటకు వచ్చి, నీ కాళ్ళళ మీద నీవు నిలబడగలిగేలా చేసిన ఆ అమ్మ మీద ఎందుకు పర్ కోపం..." అంటూ సాగర్ కళ్ళల్లోకి సూటిగా మాడసాగాను.

సాగర్ చెంపల మీద నుంచి బాధ వస్తుడు వెయ్యకుండా జారి పోతోంది— అది చాలు పశ్చాత్తపం పడుతున్నాడని, అమ్మ మనసు ఎలాంటిదో తెలిసిందనడానికి...!

